keratam.in www.digital.keratam.in

# కెరటం

సోమవారం, 26 డిసెంబర్ 2022 పేజీలు 08



# క్రీస్తు బోధనలు ఆచరణీయం

## కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు

- కొత్తగూడెం, పాల్వంచ పట్టణాల్లోన్ని పలు చర్చీల్లో క్రిస్మస్ వేడుకలు
- పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే వనమా



**శామ్, డిసెంబర్25(కెరటం ప్రతినిధి)**

క్రిస్మస్ సందర్భంగా కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్‌లోని సెంట్ ఆంఢ్రూస్ చర్చ్‌లో, కొత్తగూడెం ఆర్‌సీఎం చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వర రావు ప్రసంగించి, క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, సొసైటీ చైర్మన్ మండే హనుమంతరావు, ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, ఎంపీటీసీలు, సర్పంచులు, డైరెక్టర్లు, వార్డు మెంబర్లు, బిఆర్ఎస్ పట్టణ, మండల అధ్యక్షులు, నాయకులు ఎంఎ. రజాక్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అను బంధ సంఘాల నాయకులు, మహిళా నాయకురాలు, సెంట్ ఆంఢ్రూస్ చర్చ్ కమిటీ సభ్యులు, చర్చి ఫాదర్‌లు, క్రిస్టియన్ సోదర, సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న కొల్లు పద్మ

**శామ్, డిసెంబర్25(కెరటం ప్రతినిధి)**

ంలక్ష్మిదేవిపల్లి మండలం కారుకొండ రామవరం ఎంపీటీసీ భూక్యా స్వాతి భర్త రాంజీ అయ్యప్ప స్వామి విరుముడి కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షురాలు, శ్రీనగర్ సీనియర్ ఎంపీటీసీ కొల్లు పద్మ దంపతులు, కారుకొండ రామవరం పంచాయితీ సర్పంచ్ బలరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలు సంఘటితంగా ఉండాలి

- రాజ్యాధికారం సాధించుకునేందుకు కృషి చేయాలి
- టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు
- యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వనభోజనాలు
- నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ
- ముఖ్య అతిథిగా పాల్గొన్న నాగా సీతారాములు




**శామ్, డిసెంబర్25(కెరటం ప్రతినిధి)**

దేశంలోనే అత్యధిక జనాభా కలిగిన యాదవులకు అన్ని రంగాల్లోనూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సముచిత న్యాయం కల్పించాలని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. ఆదివారం భద్రాద్రి జిల్లా మణుగూరులో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వనభోజనాల కార్యక్రమంలో పాల్గొని నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ అత్యధిక శాతం కలిగిన యాదవులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మొండిచేయి చూపిస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాధికారం సాధించుకునే దిశగా యాదవులు అడుగులు వేయబోతున్నామని అందరు సంఘటితం అయి బీసీ అభ్యర్థులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. బీసీలందరిని చైతన్య పరిచి బీసీల హక్కులను సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అండ్ మణుగూరు ఎమ్మెల్యే రేగా కాంతారావు ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, తెలంగాణ ఫిష్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షులు చిలకల. వెంకట నర్సయ్య యాదవ్, భద్రాద్రి జిల్లా అధ్యక్షు లు పరమేష్ యాదవ్, జిల్లా యువజన అధ్యక్షులు చిత్తారి సింహాద్రి యాదవ్, యాదవ సంఘం పెద్దలు మూడు ముంతల. గంగరాజు యాదవ్,అల్లడి. పుల్లారావు యాదవ్, పలువురు యాదవ సంఘం పెద్దలు, యువత, మహిళలు, పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ వేముల భారతి

**శామ్, డిసెంబర్25(కెరటం ప్రతినిధి)**

అశ్వారావుపేట పేటలో యేసు క్రీస్తు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వాడవాడల వున్న ప్రార్ధన మందిరలు జనాలతో కిక్కిరిసిపోయాయి. లోకరక్షకుడు యేసు పుట్టాడు నేడు రక్షణ ప్రపంచానికి అవసరమని ప్రార్ధనలు మారుమోగాయి. పట్టణంలో వున్న స్టానిక మన్న, బేటేష్థ మందిరలను ఎంపీటీసీ, దిశ అధ్యక్షురాలు డాక్టర్ వేముల భారతి సందర్శించి మనులను ద్వేశించిన వారిని సైతం ప్రేమించమన్న యేసు క్రీస్తు మాటలు చాలా గొప్పవని, ప్రతి ఒక్కరు తోటివారిపై ప్రేమను చూపాలని తెలియ జేసారు. ఈ కార్యక్రమం పాస్టర్ వెంకట రత్నం, విజయ్ కుమార్, సంఘస్తులు సంగపెద్దలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

- ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు
- రేగా సమక్షంలో పలువురు బీఆర్ఎస్‌లో చేరిక

**శామ్, డిసెంబర్25(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం సమత్ భట్టుపల్లి గ్రామపంచాయతీ కురవల్లి లోని తన స్వగృహం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు కటకం లేనిన్, కటుకోజ్జల దిలీప్, శ్రీనివాస్, కొమరం కిరణ్, ల ఆధ్వర్యంలో మండలంలోని వివిధ ప్రాంతాల నుంచి బీఆర్ఎస్ పార్టీలో సుమారు 30 మంది యువకులు చేరారు. పార్టీలో చేరిన వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు గులాబీ కండవా కప్పి పార్టీలోకి ఆహ్వానించి వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ యువత రాజకీయాల్లోకి రావాలని సమాజం పట్ల సేవా భావం కలిగి ఉండాలని యువకులు తలుచుకుంటే ఏదైనా సాధించవచ్చు అని అన్నారు, రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు చేపట్టి బంగారు తెలంగాణ దిశగా ముందుకు వెళ్తున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన పథకాలను నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామానికి అందించుటకు నా సర్వశక్తులా పనిచేస్తానని అన్నారు. పినపాక నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు అన్ని రకాల ప్రణాళికల రూపొందిస్తున్నామన్నారు ఇప్పటికే గ్రామాలలో కోట్లాది రూపాయలతో సీసీ రోడ్ల ప్రారంభోత్సవాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా మిగిలిపోయిన టువంటి పనులను త్వరలో ప్రారంభించి పూర్తి చేపిస్తామన్నారు, ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలిసే విధంగా తీసుకువెళ్లాలని యువకులకు వారు సూచించారు.












## ఫాస్టర్ సాలి భాస్కర్‌ని సన్మానించిన ఏలూరి రాజేష్ కుమార్

**శామ్, డిసెంబర్25(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ శ్రీనివాసకాలనీ లో గల క్రీస్తు సంఘం చర్చిలో క్రిస్మస్ సందర్భంగా చర్చి ఫాస్టర్ సాలీ భాస్కర్‌నీ నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రాజేష్ కుమార్ అధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమములో రాజేష్ కుమార్ మాట్లాడుతూ క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. భాస్కర్ స్వచ్ఛంద సేవ సంస్థ నడుపుతూ ఎన్నో సేవ కార్యక్రమాలు చేసుకుంటూ నీరు పేదలకు అండగా, నిత్యం చాలా మంది అనాధలకు భోజనం ఏర్పాటు చేసి వారికి ఆదర్శంగా నిలుస్తున్నాడని తెలిపారు. తను సంపాదించే రూపాయి లో తొంబై ఐదు శాతం పేదలకు సహాయం చేయడంలో ఆయనకు ఆయనే సాటి అని, క్రీస్తు దయ వల్ల భాస్కర్ ఉన్నతమైన స్థానానికి ఎదగాలని యేసుప్రభునీ మనసారా కోరుకుంటున్నానునీ రాజేష్ తెలిపారు. ఈ కార్యక్రమములో చుంచుపల్లి మండల యూత్ కాంగ్రెస్ నాయకులు శనగ లక్ష్మణ్, కొత్తగూడెం పట్టణ ఎస్టీ సెల్ నాయకులు భూక్యా శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ నాయకులు మొద్దు శ్రీనివాస్, అర్.కే తదితరులు పాల్గొన్నారు.



## కాసర్ల సమ్మయ్యను పరామర్శించిన కాపు కృష్ణ

**శామ్, డిసెంబర్25(కెరటం ప్రతినిధి)**

గౌతమ్‌పూర్‌లోని కాసర్ల సమ్మయ్య సింగరేణి ఎంప్లాయ్ తల్లి దశదిన కర్మలకు టీబీజీకేఎస్ 11 మెన్ కమిటీ సభ్యులు కాపుకృష్ణ హాజరై చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ గోపు కుమార్ స్వామి, రాజేశ్వరరావు, పోశం కుమార్,సురేష్, అశోక్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.



## క్రీస్తు అందరివాడు

- మాజీ ఎమ్మెల్సీ, టిపిసిసి ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరావు
- పలు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి క్రిస్మస్ శభాకాంక్షలు తెలిపిన పోట్ల

**శామ్, డిసెంబర్25(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం నియోజకవర్గం పోస్టాఫీస్ నందు గల సీఎస్ఐ చర్చి నందు, కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ నందు గల ఆరోగ్య మాత చర్చి నందు మాజీ ఎమ్మెల్సీ, టిపిసిసి ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరావు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం పోట్ల నాగేశ్వరావు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు,నేడు 2023వ పుట్టినరోజు సందర్భంగా క్రిస్మస్ జరుపుకుంటున్న ప్రపంచ వ్యాప్తంగా వందల కోట్ల మంది ప్రజలు జరుపుకునే పండగ క్రిస్టమస్ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ మరియు కొత్తగూడెం నియోజకవర్గ టిపిసిసి సభ్యులు జె.బి శౌరీ, పాల్వంచ పట్టణ అధ్యక్షుడు కాపా శ్రీనివాస్ రావు, సీనియర్ న్యాయవాది వెల్లంకి వెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ నాయకులు అల్లాడి నరసింహారావు, కొత్తగూడెం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం రాజశేఖర్, పాల్వంచ యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు హెచ్ మధు, యువజన నాయకుడు మంద సాయి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# కలహాలు పెట్టేందుకే కుట్రలు

- సంక్షేమ రంగాన్ని ఉపాధ్యాయ - రంగాన్ని కలపడం చేయడం సరికాదు
- వసతి గృహ సంక్షేమ అధికారులకు- ఉపాధ్యాయులకు గొడవలు పెట్టే ఆలోచనను విరమించుకోవాలి
- ఎస్ఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు ఆర్.ఎల్ మూర్తి, టి.నాగరాజు


ఆర్.ఎల్ మూర్తి


టి.నాగరాజు

**శామ్, డిసెంబర్25(కెరటం ప్రతినిధి)**

కలహాలు పెట్టేందుకే అధికారులు కుట్రలు చేస్తున్నారని, సంక్షేమ రంగాన్ని ఉపాధ్యాయ - రంగాన్ని కలపడం చేయడం సరికాదని, వసతి గృహ సంక్షేమ అధికారులకు- ఉపాధ్యాయులకు గొడవలు పెట్టే ఆలోచనను విరమించుకోవాలని ఎస్ఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు ఆర్.ఎల్ మూర్తి, టి.నాగరాజు తెలి పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఐటీడీఏ పరిధిలోని హాస్టల్ సంక్షేమ అధికారి పర్మినెంట్ పోస్టులను ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యా యులకు ఇవ్వడం సరైంది కాదని ఈ చర్య వల్ల సంక్షేమ అధికారులకు, ఉపాధ్యాయులకు మధ్య ఘర్షణలు పెరిగే అవకాశం ఉందని కావున సంక్షేమ అధికారుల పోస్టులు వారికే ఉంచాలని టీచర్లకు ఉపాధ్యాయులలోనే కొనసాగించాలని ఎస్ఎఫ్ఐ తెలం గాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తోంది. ఈ మేరకు ,అధ్యక్ష కార్యదర్శులు ఆర్.ఎల్ మూర్తి, టి.నాగరాజు ఒక ప్రకటన విడుదల చేసారు. ఆశ్రమ పాఠశాలల్లో డిప్యూటీ వార్డెన్ పోస్ట్ కోసం ఉపాధ్యాయులు ప్రతి సంవత్సరం ఘర్షణ పడతారని, పాత వార్డెన్లు విద్యార్థులను పావులుగా వాడుకొని రాజకీయాలు కూడా చేస్తారని అలాంటి వాతావరణం పోవాలంటే ప్రత్యేకంగా ఆశ్రమ పాఠశాలలో కూడా పర్మినెంట్ సంక్షేమ అధికారిని నియమించాలని, సంవత్సరానికి ఒక వార్డెన్ మారడం తోటి అడ్మినిస్ట్రేషన్ ప్రాబ్లమ్స్ కూడా వస్తున్నాయని తిరిగి జనరల్ హాస్టల్లో కూడా ఇదే పద్ధతి ప్రారంభించడం సరి అయినది కాదని అన్నారు. విద్యా సంవత్సరం చివరిలో విద్యార్థుల సంరక్షణ మీద దృష్టి పెట్టాల్సిన అధికారులు సజావుగా పాలన నడుస్తున్న వార్డెన్లని ఉన్నపలంగా తొలగించి టీచర్లకు, నాలుగో తరగతి ఉద్యోగులకు హెచ్డ బ్ల్యూవోలుగా పోస్టులు ఇవ్వటం అనుమానాలకు తావి చ్చే విధంగా ఉందని అన్నారు. ప్రతి ఆశ్రమ పాఠశా లలకు కూడా ప్రత్యేకంగా వసతి గృహ సంక్షేమ అధికా రిని నియమించాలని ప్రస్తుతం సంక్షేమ అధికా రులు గా కొనసాగుతున్నటువంటి వారి స్థానాలను టీచర్లతో భర్తీ చేసే ఆలోచనను విరమించు కోవాలని ఐటీడీఏలో విడుదల చేసినటువంటి సంక్షేమ అధికారుల డిప్టేషన్ రద్దులో తిరిగి ఉపాధ్యాయులను డిప్టేషన్‌లో ఉన్నటువంటి వాళ్ళనే కొనసాగించే చర్య వెనక్కి తీసుకోవాలని కోరారు. అలాగే హాస్టల్లో వర్కర్లుగా వాచ్మెన్లుగా, కమాటీలుగా పని చేస్తున్న టువంటి నాలుగో తరగతి ఉద్యోగులని ఎటువంటి ట్రైనింగ్స్ లేకుండా ఉన్నఫలంగా సంక్షేమ అధికారు లుగా చేర్చ డం వలన రికార్డుల భద్రత, విద్యార్థుల సం రక్షణ, వారి పర్యవేక్షణ, బాగోలేదన్నటువంటి కార ణాన్ని చూపెట్టి హాస్టల్‌ని ఎత్తివేయాలనేటువంటి ఆలో చన చేసే ప్రమాదం ఉంది కాబట్టి పబ్లిక్ సర్వీస్ కమి షన్ ద్వారా రిక్రూట్ అయినటువంటి సంక్షేమ అధికా రుల ను యధావిధిగా కొనసాగించి భవిష్యత్తులో పూర్తి చేయబోయేట నోటిఫికేషన్ల తోటి ఆ ఖాళీలను పూర్తి చేయాలని సంక్షేమ రంగం, సంక్షేమ అధికారు లను ఉపాధ్యాయులని ఒకే తాటి మీదికి తీసుకురా వాలని అటువంటి ఆలోచన విరమించుకోవాలని కోరారు.



## అంబేద్కర్ సెంటర్‌లో మనుస్మృతి దహనం

**శామ్, డిసెంబర్25(కెరటం ప్రతినిధి)**

బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు తాండ్ర వెంకటేశ్వర్లు, ప్రజాసంఘాలు ఆధ్వర్యంలో మనుస్మృతి దహన కార్యక్రమం కొత్తగూడెం అంబేద్కర్ సెంటర్ నందు జరిగింది. వేల సంవత్సరాల మనువాద రాజ్యాంగాన్ని అది అనుసరిస్తున్న దుర్మార్గమైన కుల వివక్షకు నిరసనగా 1927 డిసెంబర్ 25వ తారీకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మనస్మార్తి దహనాన్ని పదివేల మందితో చేయడం జరిగింది. అందులో భాగంగా ఆదివారం కొత్తగూడెంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది మరొక రమేష్, బీసీ నాయకులు మల్లెల రామనాథం, రెడ్డి మల్ల వెంకటేశ్వర్లు, కురిమల శంకర్, కమలాపురం సత్యనారాయణ, దళిత నాయకులు ఇనగాల మొగిలి, హైలెట్ వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, కనకం సూరిబాబు, మైనారిటీ నాయకులు రహీం, ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్, భూక్య పంతులు నాయక్, మోహన్ నాయక్, కేశవ్ నాయక్, నాగేశ్వరరావు, బెజ్జంకి సత్యనారాయణ, ఏజెన్సీ నాయకులు లాల్ సింగ్, మహిళ నాయకులు కనుకుంట్ల నిర్మల తదితరులు పాల్గొన్నారు.



# మనుస్మృత తగలబెడదాం.. మానవత్వాన్ని కాపాడుకుందాం



**శామ్, డిసెంబర్25(కెరటం ప్రతినిధి)**

టేకులపల్లి మండల కేంద్రంలో మనుస్మృతి దహన్ దివాస్ కార్యక్రమంలో భాగంగా మనుధర్మ శాస్త్రాన్ని తగలబెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ జాతీయ కన్వీనర్ కల్తీ సత్యనారాయణ, టీపీఎఫ్ జిల్లా అధ్యక్షులు మంతెన సంజీవరావు, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు కాళ్ళ రంజిత్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంతెన ప్రభాకర్, అంబేద్కర్ పూలే జిల్లా అధ్యక్షులు ఎట్టి ప్రశాంత్ తదితరులు కలిసి మనధర్మశాస్త్రమును తగలబెట్టారు దీనిని ఉద్దేశించి మాట్లాడుతూ.... నిమ్న జాతులను వేదాలు చదవరాదని, వినరాదని చదివితే నాల్కలు తెగ్గొయ్యాలని, వింటే చెవుల్లో సీసం కరిగించి పొయ్యాలని మనుస్మృతి శాసించింది. నిమ్నజాతులు పైకొచ్చే అవకాశం లేకుండా అణగద్రొక్కబడేందుకు కారణమైన మనుస్మృతిని బహిరంగంగా తగులబెట్టాలని 1927 డిసెంబర్ 25న వేలాదిమంది కార్యకర్తల హర్షధ్వానాల మధ్య డా.బి.ఆర్. అంబేద్కర్, మనుస్మృతిని తగులబెట్టారు. ఆ స్ఫూర్తితో డిసెంబర్ 25న దేశంలోని అనేకచోట్ల మనుస్మృతి దహన కార్యక్రమాలు జరుగుతున్నాయి. బ్రహ్మ ముఖం నుండి బ్రాహ్మణుడు పుట్టాడని, భుజాల నుండి క్షత్రియులు, తొడల నుండి వైశ్యులు, పాదాల నుండి శూద్రులు పుట్టారని, ఈ నాలుగు వర్ణాలలోని స్త్రీ పురుషులు విచ్చలవిడిగా వ్యభిచరించడం వల్ల లెక్కలేనన్ని కులాలు పుట్టుకొచ్చాయని మనువు నిర్ధారించాడు. ఒక హిందువు అనుసరించాల్సిన విధులను మొదటిసారిగా వ్యవస్థీకరించినవాడు, సూత్ర బద్ధం చేసిన వాడు మనువు. హిందూ మత ధర్మాలను, మత విశ్వాసాలను స్మృతులు నిర్దేశిస్తున్నాయి. అలాంటి స్మృతులు 108 వున్నాయి. వాటిలో ప్రధానమైనది మనుస్మృతి. దీనిలో 2885 శ్లోకాలున్నాయి. స్మృతి అంటే ధర్మశాస్త్రం అని అర్థం. సృష్టికర్త మనువుకు చెబితే ఆయన మానవులకు వెల్లడించాడట. ఆవిధంగా మనుస్మృతి దైవికమైందని విస్తృత ప్రచారం చేస్తున్నారు. మౌర్య సామ్రాజ్య పతనం తర్వాత పుష్యమిత్రుని కాలంలో మనుస్మృతికి శాసన రూపం కల్పించడం ద్వారా బ్రాహ్మణమతాన్ని అభివృద్ధి చేశారు. స్మృతి కర్త అసలు పేరు గ్రంథంలో ఎక్కడా కనిపించదు. కానీ మనువు అనే పేరుకు ప్రాచీన భారతదేశ చరిత్రలో గొప్ప ప్రతి వుంది. ప్రపంచంలో అన్ని దేశాలలో మతాలున్నాయి. దేవుళ్ళు, దేవతలు వున్నారు. కానీ ఎక్కడా లేని విధంగా సామాజిక వ్యవస్థకు మతం ద్వారా పట్టంకట్టడమనే ప్రత్యేక పరిస్థితి మన దేశంలోనే చూస్తున్నాం. ఇది దేశాభివృద్ధికి మానవత్వ రాజ్యాంగ విలువలకు వ్యతిరేకంగా ఉన్నది కాబట్టి మన ధర్మ శాస్త్రాన్ని తగులబెట్టి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని ఈ సందర్భంగా వారు పిలుపునివ్వడం జరిగింది.



# అసంఘటిత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## ఇఫ్టు జిల్లా కార్యదర్శి డి.ప్రసాద్

**శామ్, డిసెంబర్25(కెరటం ప్రతినిధి)**

జిల్లాలో అనేక రంగాల్లో ఉన్నటువంటి అసంఘటిత రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించా లని ముఖ్యంగా భవన నిర్మాణం గ్రామపంచాయతీ, కేజీబీవీ, సింగరేణి, హమాలి, మిడ్డే మీల్స్, ఆశావర్కర్లు, గవర్నమెంట్ హాస్పిటల్స్‌లో రంగాల్లో పని చేస్తున్నటువంటి అసంఘటిత కార్మిక సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి డి.ప్రసాద్ అన్నారు. ఐఎఫ్‌టియు జిల్లాకమిటీ సమావేశం ఆదివారం కొత్తగూడెం ఇఫ్టు కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఆర్.మదుసుధన్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి డి.ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్నటువంటి అసంఘటిత రంగం, సంఘటిత రంగంలో



పనిచేస్తున్నటువంటి కార్మిక సమస్యలు పరిష్కరించడంలో వారికి చెందాల్సిన హక్కుల విషయంలో జీతాల విషయంలో కేంద్ర రాష్ట్రప్రభు త్వాలు చెల్లించకుండా మొండిగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. కొట్లాడి సాధించుకున్న కార్మిక చట్టా లను పూర్తిగా



నిర్వీర్యం చేస్తూన్నరని అన్నారు. దేశంలో రాష్ట్రంలో జిల్లాలో కోట్లాది మంది కార్మికుల అసంగటిత వివిధ రంగాలలో పనులు చేస్తూ చాలీచాలని వేతనాలతో సతమతం అవుతుంటే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకుండా కార్మికులకు అందాల్సిన జీతాలను అమలు చేయకుండా పెరుగుతున్న ధరలకు అనుకూలంగా జీతాలు పెంచకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. ముఖ్యంగా సింగరేణి పనిచేస్తున్నటువంటి కాంట్రాక్టు కార్మికుల విషయంలో యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, గత మూడు నెలల క్రితం జరిగిన సమ్మె సందర్భంగా ఇచ్చినటువంటి హామీలను వెంటనే అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాక్షులు గొనెల రమేష్, సహాయ కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, కోశాదికారి పెద్దబోయిన సతీష్, జిల్లా నాయకులు మల్సూర్, చంద్రశేఖర్, సుందర్, రాజశేఖర్, గురునాధం, గౌస్, వెల్పుల రమేష్ ,తదితరులు పాల్గొనారు.

# అరుణోదయ నాగన్న పోరు పాటను సన్మానించుకుందాం రండి

## న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి మోరా రవి పిలుపు

**శామ్, డిసెంబర్25(కెరటం ప్రతినిధి)**

అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు అరుణోదయ నాగన్న మిత్రుల ఆధ్వర్యంలో ఖమ్మంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో 26న సోమవారం జరగనున్న పోరుపాటకు సన్మానం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి మోరా రవి, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు కుంజా కృష్ణ పిలుపునిచ్చారు. సోమవారం ఖమ్మంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో జరిగే నాగన్న పోరు పాటకు సన్మానం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం






మణుగూరు రాజుపేటలో జరిగిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ.. అరుణోదయ నాగన్న కళారంగానికి గత 48 ఏళ్లుగా తన పాట ద్వారా పీడిత ప్రజల పక్షాన, సమాజంలో దోపిడీ, పీడన పోవాలని, నూతన ప్రజాస్వామిక నవ సమాజ నిర్మాణం కోసం, పాలక వర్గాల తప్పుడు విధానాలపై తన గొంతును ఎక్కుపెట్టి సాగిస్తున్న అలుపెరగని కృషిని గుర్తించి, తన మిత్రులు పాటకు పట్టాభిషేకం చేస్తున్న సందర్భంలో, కళాకారులు, కళాభిమానులు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కాసీం సార్, అందెశ్రీ, విమలక్క తదితర కవులు, రచయితలు, గాయకులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు బండ్ల వెంకటేశ్వర్లు, వైయస్ రెడ్డి, మలికంటి రాము, పొనగంటి వెంకన్న, రఫీ, సుశీల, రజిని, పాష, టీ నరేష్, తదితరులు పాల్గొన్నారు.



# క్రీస్తు బోధనలు ఆచరణీయం

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

**శామ్, డిసెంబర్25(కెరటం ప్రతినిధి)**

ఏసుక్రీస్తు తన బోధనల ద్వారా శాంతి,కరుణ, సహనం,ప్రేమను పంచారని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు.క్రిస్మస్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని ఆర్ సి ఎం,సిఎస్ఐ చర్చిల్లో జరిగిన వేడుకల్లో పాల్గొని మాట్లాడారు ఏసుక్రీస్తు మానవ రూపంలో మానవజాతి పాపాలను తొలగించడానికి భూమిపైకి వచ్చిన నేటి క్రిస్మస్ పర్వదినాన్ని అందరూ కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. మనుషులందరూ సుఖ, సంతోషాలతో అన్నదమ్ముల్లా మెలగాలని గొప్పశాంతి సందేశం ఇచ్చిన ఏసుక్రీస్తు సాటి మనుషులతో పాటు ప్రతి ప్రాణిపట్ల ప్రేమ,కరుణ,దయ కలిగి ఉండాలని ఉద్బోధించారని అన్నారు.భారత రాజ్యాంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మార్చాలని చూస్తున్నాయని, దానివల్ల క్రైస్తవ, ముస్లిం మైనారిటీల హక్కులు ప్రమాదంలో పడే ప్రమాదముందని, భారత రాజ్యాంగం రక్షించబడాలంటే,మతస్వేచ్ఛా హక్కు కొనసాగాలంటే, మన ఓటు హక్కు కాపాడబడాలంటే అది బహుజన్ సమాజ్ పార్టీతోనే సాధ్యమని, బహుజన రాజ్యంలోనే అన్ని మతాల ఆచారాలు గౌరవించ బడతాయని తెలపారు. ఈ కార్యక్రమంలో సాయి, కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడు బాపనపల్లి కళ్యాణ్,లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడు వంగా రవిశంకర్, వంశీ, పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.





# అయ్యప్పస్వామి దేవాలయానికి ధ్వజస్తంభం ఊరేగింపు...

**శామ్, డిసెంబర్25(కెరటం ప్రతినిధి)**

తెలంగాణలోనే ప్రసిద్ధి చెందిన పాల్వంచ అయ్యప్పస్వామి దేవాలయానికి ఫిబ్రవరిలో విగ్రహ ప్రతిష్ట జరపనున్నారు. దానికి గాను ధ్వజస్తంభ ప్రతిష్టను కూడా చేయనున్నారు. పాల్వంచ పట్టణానికి చెందిన ప్రముఖ ప్రింటింగ్ ప్రెస్ యాజమాని చావా కిషోర్ సుమారు 3 లక్షల రూ:ల వ్యయంతో ధ్వజస్తంభానికి దాతగా ఉన్నారు. ఆదివారం ఉదయం హుజురాబాద్ నుండి అయ్యప్ప దేవాలయం ప్రాంగణానికి ధ్వజస్తంభం తీసుకువచ్చారు. స్థానిక నవభారత్ స్కూల్ పరిసరాల నుండి భాజా భజంత్రీలతో దేవాలయం ప్రాంగణానికి ఊరేగింపుగా తీసుకువచ్చారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు దేవాలయం పూజారి బృందావనం నరసింహమూర్తి ఆధ్వర్యంలో పూజలు జరిపించారు. మహిళలు మంగళ హారతులు పట్టారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కొత్వాల శ్రీనివాసరావు, కాల్వ భాస్కర్ రావు, మేడిద సంతోష్ గౌడ్, బండి లక్ష్మణ్, బందెల శ్రీనివాస్, మిరియాల కమలాకర్, కనగాల రాంబాబు, చావా కిషోర్ కుటుంబ సభ్యులు, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.



## రాజమ్మకు నివాళ్లర్పించిన పోట్ల

శామ్, డిసెంబర్25(కెరటం ప్రతినిధి)

కొత్తగూడెం నియోజకవర్గం చుంచుపల్లి మండలం గౌతంపూర్ కాలనీ నందు సీనియర్ నాయకులు కాసర్ల సమ్మయ్య తల్లి కాసర్ల రాజమ్మ పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమల వేసి నివాళి అర్పించి వారి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్సీ, టిపిసిసి ఉపాధ్యక్షుడు పొట్ల నాగేశ్వరరావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ జె బి శౌరి, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ మోతుకూరి ధర్మారావు, టిపిసిసి సభ్యులు ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు మాళోత్ రాందాస్ నాయక్, సీనియర్ న్యాయవాది యల్లంకి వెంకటేశ్వరరావు, సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి వీరాపురం రామలక్ష్మణ్ రావు, గరీభ్ పేట ఎంపిటిసి కసనబోయిన భద్రం, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం రాజశేఖర్, పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా శ్రీనివాస్ రావు, పాల్వంచ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మధు చుంచుపల్లి మండలం అధ్యక్షుడు తెగడ బిక్షపతి ఆదరి కొమరయ్య, పోశం కుమార్, రుద్రంపూర్ వినయ్, ధన్బాద్ వార్డ్ నెంబర్ కీర్తి రవీందర్, అశోక్, ఈ వెంకటేశ్వర్లు, గట్టయ్య, బాలాజీ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## సత్యం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అన్నదానం

శామ్, డిసెంబర్25(కెరటం ప్రతినిధి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలోని బస్ స్టాండ్ ప్రాంగణంలో సత్యం స్వచ్ఛంద సంస్థఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. బీదలకు, భిక్షాటన చేసుకునే వారికి ఒక పూట భోజనం పెట్టాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పొన్నెకంటి సంజీవరాజు, ఉపాధ్యక్షులు పొన్నెకంటి వర్షిత, ప్రధాన కార్యదర్శి పొన్నెకంటి సమత, కోశాధికారి పొన్నెకంటి జయకుమారి, ఒ.బీ.సి.జిల్లా ఉపాధ్యక్షులు బుగుల రవిగౌడ్,ఆవాల శ్రీనివాస్ యాదవ్,కంచం నాగయ్య యాదవ్, బొడ్డు వేణు, తదితరులు పాల్గొన్నారు.



## యేసుక్రీస్తు భోదనలు సర్వమానవాళికి

# ఆచరణీయం

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని
- చర్చీలను సందర్శించి శుభాకాంక్షలు తెలిపిన నేతలు




శామ్, డిసెంబర్25(కెరటం ప్రతినిధి)

అహింసా, నీతి, సత్యం, ధర్మ గుణాలతో జీవించాలనే యేసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి ఆచరణీయమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. యేసుక్రీస్తు జన్మదినం క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని శనివారం కొత్తగూడెం పట్టణం, పరిసర గ్రామాల్లోని పలు చర్చీల్లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. క్రిస్మస్ కేక్ను కట్ చేసి క్రైస్తవ సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూనంనేని క్రైస్తవ కుటుంబాలనుద్దేశించి మాట్లాడారు. సర్వమతాలు మంచినే బోధిస్తాయని, అన్ని మతాల గమ్యం సమాజంలో శాంతిని నెలకొల్పడం, మానవ సంబంధాలను మెరుగుపర్చడమేనన్నారు. పండుగ సందర్భంగా క్రైస్తవ కుటుంబాలు పేదలకు తమవంతు సహకారం అందించి పండుగ ఉత్సవాల్లో భాగస్వామ్యం చేయడం, కులమతాలకతీతంగా అందరికి చర్చీలకు ఆహ్వానించి మతసామరస్యాన్ని చాటడం అభినందనీయమని ఇలాంటి ఆచారాన్ని భవిష్యత్తులో కొనసాగించాలని కోరారు. సమాజంలో శాంతిని నెలకొల్పేందుకు దోహదపడుతున్న చర్చీల అభివృద్ధికోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు మంజూరు చేయాలని, చర్చీల పాస్టర్ల సంక్షేమకోసం ప్రత్యేక సంక్షేమ పథకాలు ప్రకటించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉత్సవాలకు ఆహ్వానించిన చర్చికమిటీ సభ్యులకు ఆయన అభినందనలు తెలిపారు. ప్రతినిధిబృందంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా, జిల్లా నాయకులు కంచర్ల జమలయ్య, జి.వీరాస్వామి, మునిగడప వెంకటేశ్వర్లు, బోయిన విజయకుమార్, నాగయ్య, అజీజ్, రూపేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా 'క్రిస్మస్' వేడుకలు

- కొత్తగూడెం, పాల్వంచ చర్చిలలో ప్రార్థనలలో పాల్గొన్న పొంగులేటి శీనన్న
- క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలియజేసిన పొంగులేటి



శామ్, డిసెంబర్25(కెరటం ప్రతినిధి)

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా "క్రిస్మస్" పండుగ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, క్రిస్మస్ కార్యక్రమంలో కొత్తగూడెం సి.ఎస్.ఐ చర్చిలో మరియు పాల్వంచ సి.ఎస్.ఐ చర్చిలలో ప్రార్థనలలో పాల్గొని, వారు మాట్లాడుతూ ప్రపంచానికి ప్రేమ కరుణ దయ తత్వాన్ని పెంచి, లోకానికి శాంతి సందేశాన్ని అందించిన దివ్య స్వరూపుడు ఏసు క్రీస్తు, సమస్త ప్రజలందరూ శాంతియుతంగా జీవించాలని ఆయన ఆకాంక్షించారు, క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రజలందరి హృదయాలు ఆనందం, సంతోషంతో ఉండాలని భగవంతుని కరుణ కటాక్షాలు అందరికీ ఉండాలని ఆకాంక్షించారు, క్రైస్తవ సోదరులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య, జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, రాష్ట్ర నాయకులు ఊకంటి గోపాలరావు, తూలూరి తుళ్లూరు బ్రహ్మయ్య,ఆళ్ళ మురళి, తూము చౌదరి,ఎం.డి రజాక్,ఎర్రం శెట్టి ముత్తయ్య, తాండ్ర నాగబాబు, ఎస్కే గౌస్, సకినాల సమ్మయ్య, రాజు,గడప రాజయ్య, వినయ్,సందుపట్ల శ్రీనివాస్ రెడ్డి, తాళ్లూరి సత్యనారాయణ, తుమ్మల శివరెడ్డి, రవి గౌడ్, షణ్ముఖ చారి, నాగేశ్వరరావు, బాలు, బావ్ సింగ్, దేవరగట్ల ప్రసాద్, వీరభద్రం, కంచర్ల రాము, గాజులరాం, శ్యామ్, దుగ్గి రాశి సతీష్, అడప నవీన్ కుమార్, సత్యనారాయణ రెడ్డి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

